నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ
మంగళవారం
20,మే, 2025

## పార్టీకి కార్యకర్తలే బలం



**నందికొట్కూరు-నవభూమి :** టీడీపీకి కార్యకర్తలే బలమని నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని ఎస్.ఎస్.ఫంక్షన్ హాలులో నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్తాజయసూర్య, నియోజకవర్గ పరిశీలకులు దేవళ్ల మురళి, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, ఆయా మండలాల కన్వీనర్లు, టీడీపీ నాయకులు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించి పలు అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టాలని తీర్మానించారు. వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్క రించేందుకు కృషిచేస్తామని జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ సామాన్య కార్యకర్తలకు పట్టం కట్టే పార్టీ టీడీపీ అని ఆయన అన్నారు. నందికొట్కూరు నియోజ కవర్గం వ్యవసాయాధారిత మైనదని, రైతులకు సాగునీరు అందించేందుకు పెద్దపీట వేయాలన్నారు. ఆతర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిం చాలని ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు మాండ్ర తెలిపారు. మిడ్తూరు మండలంలో ఎత్తిపోతల పథకం ఏర్పాటుచేసి ఆ మండలానికి సాగునీరు అందిస్తామని, తంగడంచ వద్ద జైన్ ఇరిగేషన్, తదితర సంస్థలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి 24వ హనుమజ్జయంతి మహోత్సవ వేడుకలు

### అత్యంత వైభవంగా కనుల పండుగగా అప్పన్నవీడు శ్రీ అభయ ఆంజనేయస్వామి జయంతి వేడుకలు





**దెందులూరు మే 19 నవభూమి :**దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామ పరిధిలోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి 24వ వార్షికోత్సవ హనుమజ్జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కనుల పండుగ నిర్వహిస్తున్నారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు, శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి కార్యనిర్వాహక అధికారి ఈవో పితాని తారకేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు తమలపాకు అర్చన నిర్వహించారు. సోమవారం సుప్రభాత సేవ అర్చన దాతల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం 1008 చామంతుల పూలతో ప్రత్యేక పూజలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదండ రామాంజనేయ భజన సమాజం బిల్లనపల్లి మరియు రామాంజనేయ భజన సమాజం హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం సాయి కృష్ణ కోలాట బృందం వారిచే కోలాటం నిర్వహించారు. సాయంత్రం వెండి బంగారు పుష్పములతో ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నక్షత్ర హారతిని ఇచ్చారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి దేవస్థాన ఆవరణలో రాత్రి అనిల్ కుమార్ డాన్స్ ఇన్స్టిట్యూట్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం నవీన ఆర్కెస్ట్రా వారిచే మ్యూజికల్ నైట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు నిత్య ప్రసాదం సరఫరా ఆలయ కార్యనిర్వాహ కార్యదర్శి పితాని తారకేశ్వరరావు శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు మరియు ఆలయ కమిటీ పరివేక్షణ చేశారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకున్నారు.

## 18వ రోజు పోతునూరులో విద్యార్థులకు టెక్నాలజీపై అవగాహన కార్యక్రమం






**దెందులూరు మే 19 నవభూమి:**విద్యార్థులు వేసవి సెలవులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాల్లో పుస్తకాలను చదువుతూనే గ్రంథాలయాల్లో ఉన్న కంప్యూటర్ను వినియోగించుకుని టెక్నాలజీకి అనుగుణంగా ముందుకు వెళ్లాలని పోతునూరు గ్రంథాలయ గ్రంథపాలకుడు జి రాంబాబు అన్నారు. సోమవారం పోతునూరు లని గ్రంథాలయంలో 18వ రోజు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా 23 మంది విద్యార్థులకు టెక్నాలజీ పై గ్రంథ పాలకుడు రాంబాబు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా బాలిన కుమారి ఎంపిక



**దెందులూరు మే 19 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా దెందులూరు మండలం రామారావు గూడెం శివారు మలక చర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బాలిన కామేశ్వరరావు (కామయ్య) సతీమణి బాలిన కుమారిని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా బుధవారం దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ప్రమాణం చేయనున్న బాలిన కుమారికి పలువురు నాయకులు కార్యకర్తలు, రామారగూడెం గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బారిన కుమారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను ఎంపిక చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు, దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబుకు రామారావు గూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ వారికి గ్రామస్తులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు.

## జలాశయాల ఛానల్ పనులకు కోటి 30 లక్షల మంజూరు



**మాడుగుల మే 19 నవభూమి :**మాడుగుల : నియోజక వర్గం లోని నాలుగు మండలాల్లో వివిధ జలాశయాల కింద ఛానల్ పనులకు కోటి 30 లక్షల రూపాయలు మంజురైనట్లు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆదివారం తెలిపారు. నియోజక వర్గం లోని దేవరాపల్లి మండలం లోని జలాశయ ఛానల్ పనులకు 26 లక్షలు , కె.కోటపాడు మండలం లోని జలాశయ ఛానల్ పనులకు 38 లక్షలు , మాడుగుల మండలం ఎన్టీఆర్ జలాశయ ఛానల్ పనులకు 38 లక్షల 50 వేల రూపాయలు , చీడికాడ మండలం లోని జలాశయ ఛానల్ పనులకు 27 లక్షల 50 వేల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు. త్వరలోనే జలాశయ ఛానల్ పనులను ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

### రేపు వ్యవసాయ మార్కెట్ కమిటీ

# ప్రమాణ స్వీకారం మహోత్సవం

◆ దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నియామకం ◆ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గారపాటి రామ సీత



**దెందులూరు మే 19 నవభూమి :**దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) గౌరవ చైర్మన్ గా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా పెదపాడు మండలం వేంపాడు (కొక్కిరపాడు) గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు మాజీ పెదపాడు జడ్పిటిసి గారపాటి రామ సీత, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా దెందులూరు మండలం సోమవరపు పాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సీనియర్ మహిళా నాయకురాలు అల్లు జ్యోతి, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా రామారావు గూడెం శివారు మలకచర్ల గ్రామానికి చెందిన బాలిన కామేశ్వరరావు సతీమణి బాలిన కుమారిని డైరెక్టర్ గా ఎంపిక చేశారు. గాలాయగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దళిత సంఘం నాయకులు మద్దాల దయానంద రాజు, దెందులూరు మండలం సీతంపేట (కొత్తగూడెం) మాజీ ఎంపిటిసి వైకా సత్యనారాయణ (రాజా), చల్లచింతలపూడి శివారు కొత్త కమ్మవారిగూడెం గ్రామానికి చెందిన పుసులూరి బాల వెంకట సత్య వరప్రసాద్ తో పాటు చందు రంగా జవాని, దొర్రాజు భ్రమరాంబ కుమారి, గారపాటి రామకృష్ణ, మత్తే కుసుమ కుమారి, పసుపులేటి భార్గవ కృష్ణ, పెదపూడి వెంకట సుజాత, దారిబోయిన సత్యనారాయణ, షేక్ మౌలాలి, మేచారపు శ్రీనివాస్, తోపాటు పెదవేగి సొసైటీ స్పెషల్ ఆఫీసర్ డైరెక్టర్ గాను లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మరో డైరెక్టర్ గాను ఏలూరు జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి డైరెక్టర్లు గాను పూర్తిస్థాయిలో దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ని ప్రభుత్వం నియమించింది. రేపే వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారందెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారం గౌరవ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో గోపన్నపాలెం శివారు లక్ష్మీపురం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం 10 గంటల నుండి ఏఎంసీ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని దెందులూరు మండల టిడిపి అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలిపారు.

### పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై

# అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

◆ కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి ◆ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి






జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, మే 19 నవభూమి :**పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ జి.రామకృష్ణారెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లు రామ్మోహన్, తిప్పేనాయక్, ఆనంద్, వ్యవసాయ శాఖ జేడి ఉమా మహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 460 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీదారులు నుండి స్వీకరించిన అర్జీల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సదరు అర్జీలను నిర్ణీత గడువులోగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వాటిలో పేర్కొన్న సమస్యలపై ఆచారణాత్మకమైన పరిష్కారం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే కార్యాలయాలకు విచ్చేసే ప్రజలతో సైతం మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి మాత్రమే సాధారణ బదిలీలు చేపట్టాలి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసి,సాధారణ బదిలీలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ,ఆ ఉత్తర్వులలోని నిబంధనలను అనుసరించి మాత్రమే జిల్లా అధికారులు తమ పరిధిలోని ఉద్యోగులను బదిలీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉత్తర్వులలోని నిబంధనలను ఏమాత్రం అతిక్రమించరాదన్నారు. కాలం చెల్లిన వాహనాలను వేలం వేయాలి. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో నిరుపయోగంగా ఉన్న కాలం చెల్లిన వాహనాలను నిబంధనలను అనుసరించి వేలం వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లా రవాణా కమిషనర్ కు అధికారులు లేఖలు రాస్తే వాటికి అనుగుణంగా మోటార్ వాహన ఇన్స్పెక్టర్లను ఆయా కార్యాలయాలకు పంపుతారన్నారు. వాహనాలు ఉంచిన లొకేషన్ సైతం డి టి సి కి తెలియజేయాలన్నారు. వారు ఆ కార్యాలయంలోని వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులపై నివేదిక అందిస్తారని సూచించారు. అలాగే కార్యాలయంలోని పనికిరాని ఈ వేస్టేజ్ మరియు ఇతర సామాగ్రిని సైతం నియమ నిబంధనల మేరకు వేలం వేయాలని, అందుకు సంబంధించి వారి శాఖలకు చెందిన ఉన్నతాధికారుల నుంచి అనుమతి పొందాలన్నారు. వేలం వేసిన అనంతరం సంబంధిత రికార్డుల్లో వివరాలను పొందుపరచి ఆ రికార్డుల నుంచి వాటిని తొలగించాలన్నారు. ఈ ప్రక్రియను జూన్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డిసిఓ అరుణకుమారి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, డిఎండబ్ల్యూఓ రామ సుబ్బారెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, హౌసింగ్ పీడీ శైలజ, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా మలేరియా అధికారి ఓబులు, డ్వామా పిడి సలిం భాష, పిఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, డిఈఓ ప్రసాద్ బాబు, సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్,డిటిసి వీర్రాజు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి సోషల్ వెల్ఫేర్ జేడి రాధిక, ,డి టి డబ్ల్యూ ఓ రామాంజనేయులు, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన డీఎస్సీ ఉచిత కోచింగ్ శిక్షణ





**దెందులూరు మే 19 నవభూమి :**చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన వంద రోజుల మెగా డీఎస్సీ ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపురోజు కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని శిక్షణ పొందిన అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నిరుద్యోగ యువతలో నైపుణ్య అభివృధి లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫ్యాకల్టీలను తెచ్చి ఉచితంగా అభ్యర్థులకు డీఎస్సీ శిక్షణ ఇవ్వటం జరిగిందని, అనుకున్న 100 రోజులు కన్నా ఎక్కువ రోజులు పాటు శిక్షణ ఇవ్వటంతో పాటు, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందించామని, అలాగే ఇటీవల వారికి ఆన్ లైన్ టెస్టు కూడా నిర్వహించటం జరిగిందని అన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ప్రతిరోజు ఉచితంగా భోజన సౌకర్యం కూడా కల్పించామని, ఇవన్నీ కూడా వారు సద్వినియోగం చేసుకుని రాబోయే డీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణులై, ఉద్యోగాలు సంపాదించాలని, వారి జీవితాల్లో అత్యుత్తమ స్థాయికి ఎదిగి వారి కుటుంబాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో ఈ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించామని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఈ శిక్షణ శిబిరం నిర్వహించడంలో ప్రత్యేక చొరవ చూపి , కార్యక్రమ విజయవంతం అయ్యేలా కృషి చేసిన ఉప్పలపాటి రామ్ ప్రసాద్ గారు, మురళి



మాష్టారు సహా పలువురు ప్రముఖులను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు..ఈ సందర్భంగా తమ జీవితాల్లో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం తమకు ఉచిత శిక్షణ అందించి , పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా తమను ఒక తండ్రి లాగ ప్రోత్సహించి అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త టిడిపి ప్రముఖులు రాంప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గారపాటి రామ సీత, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, టిడిపి నేత గుత్తా అనిల్, పెదపాడు మాజీ ఎంపీపీ మోరు శ్రావణి. దశరథ్ టిడిపి నేతలు ఉన్నారు.

## మంగళవారం అనంతపురం అర్బన్ మినీ మహానాడు

### ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో కమ్మ భవన్‌లో భారీ ఏర్పాట్లు

### పలు కీలక తీర్మానాలకు ఆమోదం తెలిపే అవకాశం





**అనంతపురం మే 19 నవభూమి :** కమ్మభవన్ వేదికగా ఈ నెల 20 వ తేదీ మంగళవారం రోజున అనంతపురం అర్బన్ నియోజకవర్గ మహానాడు జరగనుంది. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సోమవారం మహానాడుకు సంబంధించిన టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. మహానాడులో ఎలాంటి తీర్మాణాలు చేయాలన్నది చర్చించారు. గత రెండేళ్లలో మరణించిన వారికి సంతాపం తెలపాలని నిర్ణయం తీసుకున్నారు. అర్బన్ లో చేపట్టబోయే కార్యక్రమాల గురించి తీర్మాణాలు ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వెల్లడించారు. పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి అలాగే పార్టీని ఇంకా బలోపేతం చేసే అంశాల మీద చర్చించినట్టు చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా క్యాడర్ ను సన్నద్ధం చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత కమ్మ భవన్ లో మహానాడుకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కొన్ని సూచనలు చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి మహానాడు కావడంతో అర్బన్ నియోజరవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాల వారు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

## వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించండి

### నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,మే 19,(నవభూమి)::**ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందించే అర్జీలకు భాద్యతతో కూడిన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులకు తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్,జిల్లా రెవెన్యూ అధికారి ఉదయభాస్కర్ రావు,డిపివో శ్రీధర్‌రెడ్డి, జడ్పీ సిఇవో విద్యారమ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు,ఇతర రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ప్రతి అర్జీని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దిష్ట గడువులోగా నాణ్యమైన పరిష్కారం చూపించాలని,పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నూతన వసతి గృహానికి శంకుస్థాపన

### జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి





**కారంపూడి, మే 19 (నవభూమి)** పల్నాడు జిల్లా, కారంపూడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థుల వసతి గృహం కోసం కొత్త భవనానికి శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ భవనాన్ని రూ.1కోటి 59 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎంపీ లావు కృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ, బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ నూతన వసతి గృహం బాలికలకు సౌకర్యవంతమైన వసతిని అందించడంతోపాటు, వారి విద్యకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
మంగళవారం
20,మే, 2025



# ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం

**కర్నూలు-నవభూమి:** పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో కర్నూలు నియోజకవర్గ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. 'కుడా' చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, కార్పొరేషన్ల డైరెక్టర్లు, నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు అనంతరం 'ఆపరేషన్ సిందూర్'లో ప్రాణాలర్పించిన జవాన్లకు సంతాపం తెలిపారు. అనంతరం కార్పొరేషన్ల డైరెక్టర్లు, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ సీఎం కర్నూలు పర్యటనలో సి.క్యాంపులో రైతు బజారును అభివృద్ధి చేసేందుకు చంద్రబాబునాయుడు రూ. 6 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడలో ఎన్నో పరిశ్రమలు రానున్నాయని, పాలనాపరమైన విధానాల కారణంగా ఒక్కొక్క అడుగు ముందు పడుతుందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఇప్పటి నుంచే ప్రజల్లో గుర్తింపు తెచ్చుకోవాలని మంత్రి సూచిం చారు. తనకు ఒక విజన్ ఉందని ఆ క్రమంలోనే అభ్యర్థుల ఎంపిక చేపడతానని, నగరంలోని 33వార్డుల్లో టీడీపీ అభ్యర్థులు గెలవాల్సిందేనన్నారు.

## జనసేన యువనాయకుడు మృతి: సంతాపం తెలియజేసిన జనసేన నాయకులు



**ఉప్పలగుప్తం (నవభూమి)**ఉప్పలగుప్తం మండలం చినగాడవల్లికి చెందిన మాకే దుర్గ ప్రసాద్ జనసేన యువ నాయకుడు ఇటీవల మృతి చెందారు ఆ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన అమలాపురం నియోజవర్గం జనసేన సీనియర్ నాయకులు దుర్గాప్రసాద్ తండ్రితో మాట్లాడి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు కార్యక్రమంలో జనసేన నాయకులు సీనియర్ కల్వకోను తాతాజీ, ఆకుల సూర్యనారాయణమూర్తి, చిక్కం సూర్యమోహన్, నూకల రాజా, ఆర్డీఎస్ ప్రసాద్, ఎల్ ప్రభాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేవి ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం



**మాడుగుల మే 19 నవభూమి :**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ వద్ద వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ దేవి అమ్మవారి ఆలయ అభివృద్ధి కి లక్ష రూపాయలు విరాళం అందజేశారు.కీర్తి శేషులు కూర్మాపు అప్పల నరసయ్య కుమారులు కూర్మాపు మణి కుమార్ నిర్మల కుటుంబ సభ్యులు దేవి అమ్మవారి ఆలయం గోపురం నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం గా అందజేశారు.ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నున్నా శ్రీనివాస చార్యులు దాతలను ఆశీర్వదించి , ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు దాతలను శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ కాలువలలో పూడికలు రెగ్యులర్‌గా చేయించకపోతే.. చర్యలు తప్పవు

### నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య



**నెల్లూరు,మే 19,(నవభూమి)::**పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా సోమవారం 39వ వార్డులో జరుగుతున్న పారిశుధ్య ప్రక్రియను సెక్రటరీ, ఇన్స్పెక్టర్,సూపర్వైజరలతో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య కలసి పర్యవేక్షించారు.ఖాళీ స్థలాల్లో ప్రజలు చెత్తను వేయకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని సెక్రటరీలకు సూచించారు.39వ వార్డ్ లో 5 బ్లాక్ స్పాట్స్ గాను 2 గ్రీన్ స్పాట్స్ గా మార్చాగా మిగిలిన మూడు కూడా గ్రీన్ స్పాట్స్ గా మార్చాలని సూచించారు.సైడ్ కాలువలలో పూడికలు రెగ్యులర్ గా చేయించకపోతే తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ప్రతి రోజు మేస్త్రి,సెక్రటరీ వార్డు మొత్తం తిరిగి ప్రజలతో మాట్లాడుతూ వాళ్ళకున్న పారిశుద్య సమస్యలు వెంటనే పరిష్కరిస్తూ అలాగే కాలువలలో ఉన్న చౌక్ పాయింట్స్ ని ప్రతిరోజు తీస్తూ ఉండాలని ఆదేశించారు.అలాగే దోమల వల్ల వచ్చే అనారోగ్య సమస్యల నివారణ కొరకు ఫాగింగ్,స్ప్రేయింగ్ ఆయిల్ బాల్స్ ప్రక్రియ సజావుగా వార్డులో చేస్తున్నారని గమనించి అలాగే కొనసాగించమని సూచించారు.విరిగిపోయిన చెట్టు కొమ్మలను, స్తంభాలకు వేలాడుతున్న కేబుల్ వైర్లను ఎప్పటికప్పుడు తీసివేయించవలసిందిగా ఆదేశించారు.

## టిడిపి గ్రామ కమిటీ ఎన్నిక

### హాలహర్వి గ్రామ అధ్యక్షుడుగా యం ఎర్రన్న



**ఎమ్మిగనూరు మే 19 (నవభూమి)** :ఎమ్మిగనూరు పట్టణంలో హెచ్ బి ఎస్ కాలనీ నారాయణ స్కూల్ ఎదురుగా ఉండే కెమిస్ట్రీ భవనము నందు తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నందవరం మండలంలోని వివిధ గ్రామ కమిటీలకు ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.హలహర్వి గ్రామ టిడిపి అధ్యక్షులుగా యం యర్రన్న,ఉపాధ్యక్షుడిగా బోయ గోవిందు లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కలిసికట్టుగా పనిచేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం హలహర్వి గ్రామానికి తెదేపా గ్రామ అధ్యక్షులుగా ఎన్నికైన ఎం ఎర్రన్న మాట్లాడుతూ నాకు అప్పచెప్పిన బాధ్యతను పార్టీలో అందరిని కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని, అలాగే ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డికి హాలహర్వి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు తనకు సహకరించిన వాళ్ళందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

### బీసీలకు పనిముట్లు ఇవ్వకుండా దొంగిలించిన వైసీపీ వారిపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయించండి

◆ కలెక్టర్‌ను వేడుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**దెందులూరు మే 19 నవభూమి:**"బీసీలను దగా చేసిన అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు చేపట్టాలని ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో జరిగిన %ూ+=ూ% కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వికి దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సూచించారు.సోమవారం ఉదయం దెందులూరు నియోజకవర్గంలో ఆదరణ పథకం కింద వైసిపి అక్రమార్కుల వల్ల మోసపోయిన అసలైన లబ్ధిదారులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించారు..2019 కి ముందు అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో దెందులూరు నియోజకవర్గం పరిధిలోని బిసి సామాజిక వర్గాలకు అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో బిసి కార్పొరేషన్ ద్వారా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో బీసీలకు వృత్తి ఉపాధికి సహకరించేలా వాషింగ్ మెషీన్లు, సెలూన్ చైర్లు వంటి అనేక రకాల పనిముట్లను 90% సబ్సిడీపై అందించేలా చర్యలు చేపట్టారు.. అందుకు అర్హులైన బిసి లబ్ధిదారులను గుర్తించడంతో పాటు పని ముట్లను కూడా తెప్పించారు.అయితే అవి లబ్ధిదారులకు అందించే సమయంలో ఎన్నికల కోడ్ రావటం, తర్వాత ప్రభుత్వం మారి వైసిపి అధికారంలోకి వచ్చింది. అయితే అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వాన్ని అడ్డు పెట్టుకుని అప్పటి వైసిపి ఎమ్మెల్యే కోటారు అబ్బయ్య చౌదరి, అతని తండ్రి రామచంద్ర రావు బిసి కార్పోరేషన్ గో డౌన్లో ఉన్న పని ముట్లను అక్రమంగా తరలించుకు పోయారని, అర్హులైన బీసీలకు అందాల్సిన పనిముట్లను అవినీతి అధికారుల సహకారంతో అక్రమంగా తరలించి అమ్ముకున్నారు అని, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు..బీసీలకు అందాల్సిన పనిముట్లను అక్రమంగా తరలించి బీసీలను మోసం చేసిన వైసీపీ అక్రమార్కులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు జిల్లా కలెక్టర్ ను కోరారు. విచారక కమిటీ తో క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, గౌడ్ సంఘం నియోజవర్గ అధ్యక్షులు వేగువాడ టిడిపి నేత కొనకల్ల శివమణి గౌడ్, బీసీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు బదిలీలు సక్రమంగా జరిగేనా...

**అమలాపురం. మే19.( నవభూమి ప్రతినిధి) :**రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం శ్రీ కారంచుట్టింది.ఒకే చోట అయిదు ఏళ్ళు పనిచేసిన ఉద్యోగులను బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించి వచ్చే నెల 2వతేదివరకు బదిలీల పరంపరం చేపట్టనుంది. కాగా ఎప్పటినుండో డివిజన్ జిల్లా పరిధులు దాటకుండా ఒకే మండలంలో ఆ గ్రామన్నుండి ఈ గ్రామానికి ఈ మండలం నుండి ఆ మండలానికి ఆ డివిజిన్ నుండి ఈ డివిజన్‌కు బదిలీలు చేయించుకుంటు జిల్లా దాటకుండా మండలాలు దాటకుండా డివిజన్ లోనే పనిచేస్తు రాజకీయనాయకుల కనుసందనలో పనిచేస్తు అక్రమార్జనల్లతో అవినీతి రొచ్చులో కూరుకు పోయిన కొన్నిశాఖలకు చెందిన ఉద్యోగులు ఏ ఎండకు ఆ గొడుగు పడుతున్న సందాన ఏ పార్టీ అధికారంలోవుంటే ఆ పార్టీ నాయకుల చెంతజేరి వారికి వంతపాడుతు పనిచేసే కొందరు ఉద్యోగులు అధికార పార్టీ ఎమ్మెల్యే ల జిల్లా ఇన్చార్జీల లేఖలు కోసం పార్టీ నాయకులు చుట్టు ప్రదక్షిణలు మొదలపెట్టినట్టు తెలుస్తుంది. రెవెన్యూ శాఖలో ను మైనింగ్ శాఖలో సబ్ రిజిస్టర్ కార్యాలయం మున్సిపల్ కార్యాలయం గ్రామ పంచాయితీ జిల్లాపరిషత్ కార్యాలయాల లో సిబ్బంది వేరే ప్రాంతాలకు వెళ్లకుండా యూనియన్ సంఘాలతో కలసి మూత్యువల్ బదిలీల కోసం వెంపర్లాడుతున్నట్టు తెలుస్తుంది. కొందరైతే ఖర్చుకోసం వెనకాడటంలేదనే గుస గుసలు వ్యాపిస్తున్నాయి. అంబెద్కర్ కోనసీమజిల్లాలో పాతుకుపోయిన రెవెన్యూ శాఖలోని ఉద్యోగులు జిల్లాదాటి వేరే జిల్లాకు కదలక పోవడంతో భూవివాదాల పరిష్కారాలు జరగక పోగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఎన్ని అర్జీలు పెట్టినా తరాలు మారినా పరిష్కారానికి నోచుకొనక పోవడానికి గల కారణాలు పాతుకు పోయిన ఉద్యోగులే అనేది బాధితుల ఆరోపణలు. మట్టి ఇసుక మాఫీయాలకు అక్రమ ఆక్వా చెరువులతవ్వకాలవారికి అండగా వి ఆర్ ఓలు నిలబడడం భూములు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకొనక పోవడం విధులు సక్రంగా నిర్వహించకపోవడం సంపాదనకు అక్రమదారులకే అండగా నిలవడం వంటి పరిస్థితులు నుండి బయట కు వెళ్లకుండా ఇక్కడిక్కడే పనిచేసుకుని ఆస్తులు కూడాబెట్టుకుంటు రాజకీయ నాయకుల కనుసందనలో పనిచేస్తు రాజకీయ పైరవీలు సాగిస్తున్నారు. మామిడికుదురుమండలంలో ఎప్పటినుండో పరిష్కారం కాని భూవివాదాలు కో కొల్లంగా ఉన్నట్టు ఇటీవల ఎమ్మెల్యే చేపట్టిన ప్రజాసమస్యల వేధికలో బహిర్గతమయ్యాయి. ఇన్చార్జిలు పనిచేయడంతో సమస్యపరిష్కారం కావడంలేదనేది బాధితుల ఆరోపణ. గతంలో పనిచేసిన వారి తప్పులు సరిదిద్ద దంలో పూర్తి చర్యలు గైకొనే అధికారి కూడా లేకపోవడం ఇదే పరిస్థితి చాలామండలాల్లో కొనసాగుతుంది ఈ నేద్యంలో బదిలీలు సక్రంగా జరిగితే భూవివాదాల పరిష్కారం తో పాటు కూటమి ప్రభుత్వ లక్ష్యం నెరవేరగలదనే బావించవచ్చు. మామిడికుదురు అల్లవరం అమలాపురం అయినవిల్లి కొత్తపేట గన్నవరం రాజోలు ముమ్మిడివరం కాట్రేను కోన మండలాల లో పాతుకు పోయిన వారినందరిని వేరే జిల్లాలకు సక్రంగా బదిలీ చేస్తే కూటమి ప్రభుత్వం చేపట్టే ప్రక్షాళన సక్రంగా కొనసాగ గలదని విశ్వశించ వచ్చు.

### పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై

# అభిప్రాయాల సేకరణ తప్పనిసరి

◆ ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలి ◆ ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు

◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్




**నెల్లూరు,మే 19,(నవభూమి)::**ప్రజాసమస్యల పరిష్కారవేదిక (పిజిఆర్ఎస్) అర్జీల పరిష్కారంపై అర్జీదారుల నుంచి అభిప్రాయాలు తప్పనిసరిగా సేకరించాలని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు,ఉపాధిహామీ,హౌసింగ్,పిఎం సూర్యఘర్ యోజన పథకం మొదల్కెన అంశాలపై సబ్‌కలెక్టర్లు,ఆర్డీవోలు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు,తహశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల నుంచి సంబంధిత సచివాలయాల సిబ్బంది అభిప్రాయాలు తెలుసుకుని రిపోర్టు అందించాలని,ఈ విషయమై ఎంపీడీవోలు ప్రత్యేకశ్రద్ధ పెట్టాలన్నారు.అలాగే అర్జీల ఆడిటింగ్‌ను కూడా పెండింగ్ లేకుండా పరిష్కరించాలని ఆర్డీవోలను ఆదేశించారు. పిజిఆర్ఎస్ అర్జీల్లో 60శాతం రెవెన్యూ సమస్యలపైనే వస్తున్నాయన్న కలెక్టర్,ప్రతిఅర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఎండార్సుమెంటుతో పాటు తగిన ఆధార పత్రాలను కూడా అప్‌లోడ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పనుల వేగం పెంచాలని,ప్రతివారం కనీసం 70శాతం తగ్గకుండా పనులు జరిగేలా ఎంపిడివోలు,ఎపివోలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.చాలా మండలాలు ఉపాధి పనుల కల్పనలో ఇంకా వెనుకబడి వున్నాయని, ఉపాధిపనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిసస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయాన్ని కూడా లబ్ధిదారుల ఖాతాలకు జమచేసిందని, దశలవారీగా నిర్మాణాల్లో వేగం పెంచి పూర్తి చేయాలన్నారు.ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,వార్డు అమెనిటీస్ సెక్రటరీలు క్షేత్రస్థాయిలో పర్యటించి అదనపు సాయం జమ అయిన లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లను త్వరగా పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.పిఎం సూర్యఘర్ యోజన పథకం ఏర్పాటు చేసుకోవడంతో కలిగే లాభాలను పూర్తిస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.విద్యుత్ సబ్ డివిజన్లవారీగా విద్యుత్‌శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆధార్‌కార్డులు లేని ఎస్‌టిలకు త్వరగా కార్డులు ఇప్పించేందుకు కృషిచేయాలని ఎంపిడివోలకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్‌వో ఉదయభాస్కర్,జడ్పీ సీఈవో విద్యారమ, హౌసింగ్,డ్వామా పిడిలు వేణుగోపాల్,గంగా భవాని, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్,సమగ్ర శిక్ష ఏపీసి వెంకటసుబ్బయ్య,ఐటిడిఎ పివో మల్లికార్జునరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ పేటలో ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు



**ఆత్మకూరు నవభూమి మే 19 :**ఆత్మకూర్ నియోజకవర్గం పరిధిలోనిఅనుమసముద్రంపేట మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మొగల్ నిస్సార్ అహ్మద్ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ దగ్గరలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మొదటగా పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు కొనియాడారు. సాధిస్తాం సాధిస్తాం సుందరయ్య ఆశయాలు సాధిస్తాం అంటూ నినాదాలు చేస్తూ, నివాళులర్పించారు.. అనంతరం ఈ కార్యక్రమంలో సుందరయ్య పేరుతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు లక్ష్మీపతి మాట్లాడుతూ...విడవలూరు మండలంలోని అలగానిపాడు గ్రామంలో 1913 వ సంవత్సరం మే 1వ తేదీన సుందరయ్య జన్మించడం జరిగిందన్నారు. సుందరయ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో అంటరానితనంపై అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరిగిందనీ తెలిపారు. 1933 వ సంవత్సరంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ అప్పటినుండి ఆ కార్మిక సంఘాలను దేశవ్యాప్తంగా వ్యాపింప చేశారన్నారు..1946లో భూమికోసం భుక్తి కోసం తెలంగాణలో సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి సుమారు 3000 గ్రామాల్లో 10 లక్షల ఎకరాలు చేయడం జరిగింది.దాని ప్రభావంతో భారతదేశంలో జమీందారీ తరం తగ్గి భూ సీలింగ్ చట్టం అమల్లోకి రావడం జరిగిందన్నారు. కాలానుగుణంగా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు అన్ని కూడా ఆ చట్టాలను అమలులో చేయడం జరిగింది. ప్రస్తుత పరిస్థితుల్లో పేదలకు భూమిని పంపిణీ చేయడం మానేసి పెద్ద పెద్ద కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వ భూములను అప్పజెప్పే పనుల లో నిమగ్న మయ్యాయన్నారు. వెంటనే భారతదేశంలోని పేదలందరికీ భూమిలేని ప్రతి నిరుపేదలకు, భూమిని పంపిణీ చేయాలని, పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను, తప్పక కొనసాగించాలని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ పేట మండలం కౌలు రైతు సంఘం నాయకులు దిలియాజ్, మండల సిపిఎం పార్టీ నాయకులు అస్లాం, సిఐటియు నాయకులు గయాజ్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దు

### అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చేస్తాం



**నెల్లూరు,మే 19,(నవభూమి)::**నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత,సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు.పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 17వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాలలో కమిషనర్ సోమవారం పర్యటించారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కొన్ని భవనాలకు కొలతలు వేయించి అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేశారు. రీ సర్వే ద్వారా ఆస్థి పన్నుల సవరణలు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని, కొలతలకు, పన్ను డిమాండ్ కు మధ్య వ్యత్యాసం ఉండకూడదని సూచించారు.రోడ్లను ఆక్రమిస్తూ ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని అనధికార నిర్మాణాలను తప్పనిసరిగా కూల్చివేస్తామని కమిషనర్ హెచ్చరించారు.డ్రైను కాలువలను ఆక్రమిస్తూ చేపట్టిన ర్యాంపులు,మెట్ల నిర్మాణాలను తొలగించి అవసరమైన చోట సిల్ట్ తొలగింపు పనులను చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

## గ్రామ అధ్యక్షులుగా ఎన్నిక

### పార్టీ అభివృద్ధికి కృషి చేస్తాం:

### ముగతి టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుగిరి నరసింహులు



**ఎమ్మిగనూరు,మే 19 (నవభూమి):**నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు గా ఎన్నికయ్యారు.పట్టణంలోని కుర్ని ఫక్షన్ హాల్ లో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్ సమక్షంలో గ్రామ కమిటీ ఎన్నికలో భాగంగా గ్రామ అధ్యక్షులు గా బోయ గుగ్గిరి నరసింహులు,ఉపాధ్యక్షులు గా నడిపి నరసన్న ఎన్నుకున్నారు.ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపి గ్రామంలో పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని తెలిపారు.ఎన్నికైనా వారు మాట్లాడుతు మా పై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షులు ఉపాధ్యక్షులు లుగా ఎన్నిక చేసిన ఎమ్మెల్యే బివి కి, ఈరన్న గౌడ్,భార్గవ్ యాదవ్ లకు ధన్యవాదాలు తెలిపి పార్టీ అభివృద్ధి కి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భార్గవ్ యాదవ్, కొండారెడ్డి, గిర్ని ఆంజనయ్య, కాపు వీరారెడ్డి,మాజీ సర్పంచ్ బాలరాజు,తాయన్న,చిన్న ఉసేని దస్తగిరి,వేంకటేష్ గౌడ్,వార్డ్ మెంబర్ నాగరాజు,కడుబూరి, ఈడిగ నాగరాజు, ఈడిగ వెంకటేష్ గౌడ్, చిన రంగన్న, ముగతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## విధేయతకే పట్టం కట్టిన ఆనం

### వ్యవసాయ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా..

### ఆత్మకూర్ మార్కెటింగ్ చైర్మన్ అరికట్ల జనార్ధన్ నాయుడు



**మర్రిపాడు-నవభూమి:**రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి సారధ్యంలో ఆత్మకుర్ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా అరికట్ల జనార్ధన్ నాయుడు నేను ఎన్నికైనందుకు ఆనం రామనారాయణ రెడ్డి ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీడియా సమక్షంలో ఆయనకి కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా మర్రిపాడు లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఒకే పార్టీలో ఉంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్ని అవమానాలు కష్టాలు వచ్చినా ఎదుర్కొంటూ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తూ పనిచేశాను ఈ అడుగుజాడల్లోనే వ్యవసాయ కమిటీ చైర్మన్ బాధ్యతలు నాకు అప్పగించినందుకు ప్రతి ఒక్క రైతుకి అందుబాటులో ఉండి వాళ్ళ కష్టాలు పాలుపంచుకొని రైతులలో నేను ఒకటవుతానని తెలియజేశారు.

## రెడ్డి సత్యనారాయణ మాస్టర్ పేరు మీద శాశ్వత ప్రాజెక్టు:ఎమ్మెల్యే

**మాడుగుల మే 19 నవభూమి :**మాడుగుల : మండలంలోని ఎమ్. కోటపాడు చెరుకు కాట వద్ద సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మినీ మహానాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత మాజీ మంత్రి , నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి సత్యనారాయణ మాస్టర్ పేరు మీద మాడుగుల నియోజక వర్గం లో శాశ్వత ప్రాజెక్టు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు నియోజక వర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి సోమవారం తెలిపారు. ఇప్పటికే మాడుగుల నియోజకవర్గం లో పలు ప్రాజెక్టులకు ప్రముఖుల పేర్లు పెట్టడం జరిగిందని , ఆ విధంగానే రెడ్డి సత్యనారాయణ మాస్టార్ పేరు మీద ప్రాజెక్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట కొప్పు వెలమ సంక్షేమ శాఖ చైర్మన్ పీ వీ జి కుమార్ , జిల్లా టిడిపి అధ్యక్షుడు బత్తుల తాతబ్బాయి నియోజక వర్గం నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి

**కర్నూలు-నవభూమి:** అసంబద్ధంగా ఉన్న పాఠశాలల పునర్విభజన, క్రమబద్ధీకరణ ఉత్తర్వులను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 19, 20, 21 తేదీల్లో డీఈవో కార్యాలయాలు, 23న విద్యా భవన ముట్టడిని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక పిలుపునిచ్చింది. ఆదివారం స్థానిక ఎస్టీయూ భవన కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది. పీఆర్‌టీయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.కరుణానిధి మూర్తి మాట్లాడుతూ బదిలీల్లో, పదోన్నతుల్లో ఉన్నఅసంబద్ధమైన విషయా లను తొలిగించిన తర్వాతనే బదిలీలు పదోన్నతుల ప్రక్రియను చేపట్టా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రావు, ఏపీయూఎస్ రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, యూటీఎఫ్ రవికుమార్, ఏఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు గోకారి, జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్, మరియా నందం ఏపీటీఎఫ్-257 మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రం గన్న, పీఆ ర్‌టీయూ ధనుంజయ, ఎనవీ కృష్ణారెడ్డి, ఆపస్ జిల్లా అధ్య క్షుడు నాగి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఏపీటీఏ మధుసూదన రెడ్డి, హుశేన పాల్గొన్నారు.



## రహదారి విస్తరణ పనుల్లో కాలువ తొలగింపు

### ఇళ్ల ముందు నిలిచిన వర్షపు నీరు



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 20 :**రహదారి విస్తరణ పనుల్లో మురుగునీటి కాలువను తొలగించడంతో వర్షపునీరు ఇళ్ళ ముందు నిలిచి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మండలంలోని బసవరాజు కండ్రిగలో కొన్ని కుటుంబాలకు చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండేళ్ల క్రితం పలమనేరు-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టారు. ఆ సమయంలో బసవరాజు కండ్రిగ వద్ద ఉన్న బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డు, హరహదారి ప్రక్కన ఉన్న మురుగునీటి కాలువను తొలగించి, విస్తరణ పనుల అనంతరం మళ్లీ అవి ఏర్పాటు చేస్తామని అప్పుడు అధికారులు తెలియజేశారు. అయితే మరుగునీటి కాలువ కొంతమేరకు వేసి పనులను ఆపేశారు. బస్సు షెల్టర్, గ్రామం పేరును సూచించే సూచిక బోర్డును ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. ఈ నేపథ్యంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వర్షపు నీరంతా ఇళ్ళ ముందు నిలిచిపోతుండడంతో దోమలు వ్యాప్తి చెంది రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరుగునీటి కాలువ, గ్రామం పేరు గల సూచిక బోర్డు, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా జాతీయ రహదారి ఈఈ సలాం దృష్టికి కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు ఈ విషయాలను తీసుకెళ్లగా ఆయన పదహైదు రోజు లోపల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల -నవభూమి :** నిర్ణిత గడువులోగా అర్జీ దారుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిచిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు వారి సమస్యలను స్వేచ్ఛగా ఎస్పీకి విన్నవించుకున్నారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, ఇతర సమస్యలపై వచ్చిన 50 అర్జీలను ఎస్పీ పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కరానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని తెలిపారు. పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని పోలీస్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలపై ఆడిట్ నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ దృష్టి కి తెచ్చారు. 170 దరఖాస్తులు నమోదయ్యాయి. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ సావధానంగా విన్నారు. వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. కొన్నిటిని క్షేత్రస్థాయి పరిశీలనకు, మరికొన్నింటిని విచారించాలని అధికారులను ఆదేశించారు పీజీఆర్ఎస్ లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు నిశితంగా పరిశీలించి, పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు. పరిష్కారమైన అర్జీకి సంబంధించిన సదరు ఫిర్యాదుదారుడి ఇంటి వద్దకు వెళ్లి ఫోటో అప్ లోడ్ చేయాల్సి ఉందన్నారు. ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# ఆక్రమణల చెరలో రెవెన్యూ డ్రైన్లు..

◆ పంట పొలాల నుంచి నీరు దిగక రైతులు ఆవేదన.. వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ ల్యాండ్‌గా మారిపోతున్నాయి..10 ఏళ్ల నుంచి అధికారులకు నాయకులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం..



**అమలాపురం. మే18.( నవభూమి ప్రతినిధి):**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడి కుదురు మండలంలో నగరం నుంచి మామిడికుదురు తహసిల్దార్ కార్యాల వరకు మామిడి కుదురు నుంచి పాచర్లపూడి వరకు రెవిన్యూ డ్రెయిన్ లను అధికార పార్టీలకు చెందిన నాయకు లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు డ్రైన్లు ల ను ఆక్రమించి రైతులు నీరు దిగటానికి కూడా వీలు లేకుండా అలాగే . డ్రెయిన్ గుట్టల మీద నడవడానికి కూడా గట్లు లేకుండా కొబ్బరి చెట్లు తో రియల్ ఎస్టేట్ల వ్యాపారులు ఆక్రమణలతో నిండి ఉంది ఇది ఇలా ఉంటే వెళ్లడానికి కూడా ఇబ్బందిగా ఉంటుంటే రైతు నాయకుడు అని చెప్పుకునే ఒక టిడిపి నాయకు డు అపార్ట్మెంట్ లనుంచి పలు గృహాల నుంచి నేరుగా రెవెన్యూ డ్రైన్లోనికి లావెట్రిన్ గొట్టాలు నీరు పారే పైపులు అమర్చడంతో దానికి తోడు అపార్ట్మెంట్లో ఉన్న ఇళ్లల్లో నుంచి ఉన్న చెత్త ఆ డ్రైన్ ల లో పారవేయటం వల్ల దుర్గంధంతో ఎక్కడ చూసినా ముంపు నీరే తాండవిస్తుంది వర్షాకాలం వచ్చిందంటే చే లల్లో నుంచి ముంపు నీరు దిగటానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు అసలు డ్రెయిన్లు . కొద్దిపాటి వర్షాలు కురిస్తే నీరు దిగక. కొన్ని వందల ఎకరాలు పొలాలు ముంపున బారినపడి రైతులు నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు గత. కాంగ్రెస్ టిడిపి వైఎస్ఆర్సిపి ప్రభుత్వాల పాల నుంచి ఆ పార్టీలకు చెందిన నాయకుల వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ ల్యాండ్ గా మార్చేసి ఆక్రమణలతో ఒకపక్క పంట కాలువలు ఒకపక్క రెవెన్యూ డ్రెయిన్లు పూర్తిగా వీరు కను సన్ననలో డ్రైన్లు లు పంటబోదుల్లాగా కుచించిపోయినవి ప్రతి పంటముంపును బారినప్పుడల్లా అధికారులకు నాయకులకు రైతులు విన్నవించిన చెవిటోడు ముందు శంఖం ఊదినట్టుగానే ఉన్నట్టు ఉంది



ఒకవేళ ప్రజా ప్రతినిధి కి తెలిసి అధికారులకు చెప్పి చేయమన్నా . ఈ కుహన నాయకు డు డబ్బుతో వ్యవస్థలను మేనేజ్ చేయడం అడ్డుపడటం అధికారులు ను మేనేజ్ చేసి తాత్సారం చేయడం అధికారులు కూడా ఆయన చెప్పిందే వేదంతో ఈ మామిడికుదురు మండలంలో అలవాటు అయిపోయింది అని కొంతమంది రైతులు వాపోతున్నారు. ఉపాధి కూలీలు ఈ రెవెన్యూ డ్రైన్ ను బాగు చేయాలంటే భయమేస్తుందని గతంలో బాగు చేసినప్పుడల్లా సీసా పింకులు ఇంజక్షన్ చిరంజీలు నాన్న కచ్చ ట అంతా పాడవేసి దుర్గంధంతో వెదజల్లుతుందని మేము అనారోగ్య పాలవుతున్నామని కొంతమంది ఉపాధి కూలీలు మహిళలు వాపోతున్నారు ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు వెన్నుముకని చెప్పుకునే కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఈ రెవెన్యూ డ్రైన్లను ప్రభుత్వ నిబంధనలతో జెసిబి లతో తవ్వించి రెండు వైపులా రైతులు వెళ్లే దారి ఉండేటట్టు చేస్తేనే రైతులకు దాని ఫలితం ఉంటుందని లేదంటే రాబోయే తరాలకు చాలా ముప్పు వాటిల్లుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నత అధికారులు స్వయంగా పర్యవేక్షించి కుహన నాయకులు మాట వినకుండా చట్టం తన పని తను చేసుకు పోతున్నట్లు ప్రభుత్వ నిబంధనలతో డ్రైన్లు లను ఆధునీకరించాలని రైతులు ముక్తకంఠంతో కోరుచున్నారు.

# పర్చూరు నియోజకవర్గంలో బీటీ రోడ్లకు మహర్దశ!

◆ రూ. 13.25 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం ◆ ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో మరమ్మతులు





**పర్చూరు, మే 19 (నవభూమి):** పర్చూరు నియోజకవర్గంలోని పలు రహదారులకు కూటమి ప్రభుత్వంలో మహర్దశ పట్టనుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేసిన అవిరళ కృషి ఫలించడంతో నియోజకవర్గంలోని పలు రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద మొత్తం రూ. 13.25 కోట్లు విడుదల కావడంతో పలు ప్రధాన రహదారులు బీటీ రోడ్లతో కళకళలాడనున్నాయి.ప్రధానంగా వింజనంపాడు నుండి తిమ్మరాజుపాలెం వరకు వయా పోలూరు శ్యామల వారి పాలెం వరకు 10.50 కిలోమీటర్ల మేర రూ. 7.50 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. అలాగే, కడవకుదురు ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతగుంపల రహదారికి రూ. 1.60 కోట్లు, ఎన్ హెచ్ 16 కోనంకి నుండి వలపర్ల వయా జంగమేశ్వరం వరకు రహదారి నిర్మాణానికి రూ. 3.50 కోట్లు మంజూరయ్యాయి. ఎన్ హెచ్ 16 బొల్లాపల్లి వద్ద మరమ్మత్తుల కోసం రూ. 65 లక్షలు కేటాయించారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రహదారుల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. పలుమార్లు అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయడంలో సఫలమయ్యారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో మంజూరైనప్పటికీ, వైసిపి ప్రభుత్వం టెండర్లు రద్దు చేయడంతో ఈ పనులు నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.గతంలో రోడ్ల దుస్థితిపై ప్రజలు అనేకసార్లు ఆందోళన వ్యక్తం చేశారు. కోనంకి నుండి వలపర్ల రహదారి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులతో తాత్కాలిక మరమ్మతులు చేయించారు. వలపర్ల తెలుగు యువత శ్రమదానం చేసి గుంతలు పూడ్చారు.ప్రస్తుతం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో నియోజకవర్గంలోని ప్రధాన రహదారులు కొత్త రూపు సంతరించుకోనున్నాయి. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రోడ్లు బాగుపడటంతో ప్రజలకు ప్రయాణం సులభతరం కానుంది. ఎమ్మెల్యే ఏలూరి కృషికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అర్జీదారుని సమస్యను పూర్తిగా పరిశీలించి

# ఆ సమస్యను తక్షణమే పరిష్కరించాలి

◆ అప్పుడే సమస్య పరిష్కారం: కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం మే 19: (. నవభూమి ప్రతినిధి)** అర్జీదారుల సమస్య లను కచ్చితంగా పరిశీలించి తక్షణమే పరిష్కార మార్గం చూపినప్పుడే ఆ సమస్య పరిష్కారం మౌతాదని పరిష్కారంతోపాటు సంతృప్తి కర స్థాయిలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులకు సూచించారు. సోమవా రం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా పిడి మధు సూదన్, సర్వ శిక్ష అభియాన్ ఏపీసి జి మమ్మీ, ఎస్ డి సి కృష్ణ మూర్తిలు అర్జీదారుల నుండి సుమారుగా 225 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ అర్జీల పరి ష్కారంలో జవాబుదారీ తనం తప్పనిసరన్నారు అచ్చిదారుల సమస్యలను తక్షణమే పరిశీలించినప్పుడే ఆ సమస్య పరిష్కారం అవుతుందనిపిజిఆర్ఎస్ లో విభిన్న అర్జీలు ఇవ్వడం జరుగు తోందని,ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తి స్థాయి మరింత పెంచేలా అధి కారులు అంకితభావంతో పనిచేయాలన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిం దని అధికారులు అంత కన్నా ఎక్కువ ప్రాధాన్యత నిచ్చి ఫిర్యాదుల పరిష్కా రాన్ని వేగవంతం చేయా లన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులు అర్థం చేసుకుని చక్కని పరిష్కా రాన్నిచూపించాలన్నారు. పరిష్కారం కాని సమస్య లు ఉంటే అర్జీదారునికి ఏ కారణం చేత సమస్యను పరిష్కారం చేయలేక పో తున్నామో అర్థమయ్యే లా వివరించాలన్నారు .పిజిఆర్ఎస్ అర్జీలు పునరావృతం అయితే సంబంధిత అధికారులే పూర్తిగా బాధ్యత వహిం



చాలన్నారు.ప్రజా సమ స్యలే పరిష్కారమే ధ్యే యంగా అధికారులు కృషి చేయాలన్నారు అర్జీలకు ప్రత్యేక ప్రాధాన్యత నివ్వ డంతో పాటు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, పునరావృతం కా కుండా సంతృప్తి కరమైన, నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదుదా రుల నుండి అర్జీలు స్వీకరించి వారితో స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమ స్యలను సావధానంగా విని తెలుసుకుని పూర్తి స్థాయిలో పరిష్కరి స్తామని భరోసాను కల్పిం చారు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్య క్రమానికి విచ్చేసిన ప్రతి అర్జీదారుడు పూర్తి స్థాయి లో సంతృప్తి చే%శీ% దేలా సత్వర, శాశ్వత పరిష్మా రానికి చర్యలు చేపట్టాల ని అధికారులను ఆదేశిం చారు. జిల్లాస్థాయి అధికా రులు తప్పకుండా అర్జీదా రులతో మాట్లాడి, సమ స్య పూర్వపరాలు తెలు సుకొని సరైన పరిష్కారం చూపాలని, అందువల్ల అర్జీలు పునరావృతం కాకుండ ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

# మాడుగుల వైస్ ఎంపీపీగా పొలిమేర విజయలక్ష్మి ఎన్నిక

**మాడుగుల మే 19 నవభూమి :**మాడుగుల : మండల ఉపాధ్యక్షులు గా మాడుగుల వన్ ఎంపీటీసీ పొలిమేర విజయ లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల ఉపాధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఎన్నిక అధికారి వీరం నాయుడు ఆధ్వర్యం లో ఈ ఎన్నికలు నిర్వహించారు.మొత్తం 15 మంది సభ్యులు ఎన్నికకు హాజరయ్యారు.ఎంపీపీ వెంకట రాజారాం విజయ లక్ష్మి పేరును ఉపాధ్యక్షులు గా ప్రతిపాదించగా , మాజీ ఎంపీపీ మాడుగుల ఎంపీటీసీ 2 రామ ధర్మజబలపరిచారు.సభ్యులంతా ఆమోదించారని ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం ఎన్నికైన ఉపాధ్యక్షులు విజయ లక్ష్మి కి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు .ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వలపర్లలో రూ.3.5 కోట్లు వ్యయంతో నూతన రోడ్లు నిర్మాణం

### ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలిపిన గ్రామస్తులు



**వలపర్ల, మే 19 (నవభూమి) :**కోనంకి నుండి వలపర్ల మీదుగా కొండమూడు వరకు 3.5 కోట్ల రూపాయలతో తారు రోడ్ల మంజూరుకు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ, వలపర్ల గ్రామంలోని ప్రధాన కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం నుండి సినిమా హాల్ సెంటర్ వరకు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీల కార్యకర్తలు, నాయకులు మరియు గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, తెలుగుదేశం, బిజెపి మరియు జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు. రోడ్డు మంజూరు పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావుకు అభినందనలు తెలిపారు. ఈ కొత్త రోడ్డు వల్ల ఆ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని, అభివృద్ధికి దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 21న జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం

### జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల- నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి , జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం ఈ నెల21వ తేదీ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వా పథకాల అమలు , పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ సమీక్ష సమావేశం బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమీక్షా సమావేశమునకు జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అభివృద్ధి పనులపై పూర్తి సమగ్ర సమాచారంతో కార్యక్రమమునకు హాజరు కావాలని అయన తెలిపారు.

## తిరంగ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బండారు

### సైనికులకు సంఘీభావంగా తిరంగ ర్యాలీ



**మాడుగుల-నవభూమి :** మండలం లోని ఘాట్ రోడ్డు జంక్షన్ లో సోమవారం పాకిస్తాన్ పై సింధూర్ ఆపరేషన్ విజయ వంతమైన నేపథ్యం లో తిరంగ యాత్ర ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు సైనికులకు సంఘీభావంగా ఈ తిరంగ యాత్ర ర్యాలీ నిర్వహించారు.ఘాట్ రోడ్డు జంక్షన్ నుంచి ఎం. కోటపాడు చెరకు కాటా వరకు తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించి మేమంతా మీ వెంట ఉన్నా మంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్ లు , నియోజకవర్గం లో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగుల కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**మాడుగుల మే 19 నవభూమి :**మాడుగుల: మండల కేంద్రం మాడుగులలో మూడవ సచివాలయంలో సోమవారం కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఉద్దేశంతో రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారని ఆయన తెలిపారు. మహిళలు క్రమం తప్పకుండా శిక్షణ కార్యక్రమానికి హాజరై శిక్షణ పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహిళలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులకు డబ్బులివ్వండి

**తాడేపల్లిగూడెం-నవభూమి:**తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో 2014%-%19 మధ్య చేపట్టిన ఉపాధి పనులకు బిల్లు చెల్లించలేదు. చేపట్టిన పనులకు సొమ్ముకోసం కాంట్రాక్టర్లు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. అప్పట్లో చేపట్టిన సీసీ రోడ్లు, కల్వర్టులు, గోకులం షెడ్ పనులకు సొమ్ము అందక కాంట్రాక్టర్లు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ సర్కార్ ని?ధులు విడుదల చేయకపోగా చేసిన పనులపై వైసీసీ నాయకులు తీవ్ర విమర్శలు చేశారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెండింగ్ పనులకు సంబం ధించిన నిధులు విడుదల చేస్తామని ప్రకటించడంతో కాంట్రాక్టర్లలో ఆశలు చిగు రించాయి. జిల్లాలో గత ప్రభుత్వంలో చేసిన ఉపాధి పనులకు సంబందించి రూ.298 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించాల్సి ఉంది. జగన్ సర్కారుపై కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించగా రూ.34 లక్షలు దఫదఫాలుగా చెల్లించారు. ఇంకా రూ.2.64కోట్లు చెల్లించాల్సి ఉంది. ఈ నిధుల కోసం కాంట్రాక్టర్లు ఎదురుచూస్తున్నారు.అధికంగా కల్వర్టులే..2014%-%19 సంవత్సరాల మధ్య ఉపాధి పనుల్లో వంతెనల పనులకు ఎక్కువ బకాయి చెల్లించాల్సి ఉంది. జిల్లాలో 240 పనులకు సంబందించి రూ. 1.20 కోట్లు చెల్లించాల్సి ఉండగా తరువాత స్థానంలో గోకులం షెడ్లు 650 పనులకు రూ.80 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయి. మరికొన్ని పనులకు సొమ్ము చెల్లించాల్సి ఉంది. వీటిలో అధికంగా తాడేపల్లిగూడెం మండలానికే ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయి.

నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
మంగళవారం
20,మే, 2025

# కొల్లేరు.. కట్టుబాట్ల వివాదం



**కైకలూరు-(నవభూమి):** కొల్లేరు గ్రామా ల్లో కట్టుబాట్లు మధ్య పెద్దలు నిర్వహించే పంచాయతీల్లో వివాదం చోటు చేసుకుని గ్రామ సర్పంచ్‌తో పాటు మరో మహిళపై దాడి చేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకున్నది. వివరాలు ఇలా ఉన్నాయి.. కొంతకాలం క్రితం కైకలూరు మండలం చటాకాయ్ గ్రామంలో క్షుద్రపూజలు చేస్తున్నారని కొంతమందిపై గ్రామపెద్దలు, ప్రజలు దాడి చేశారు. అప్పటి నుంచి గ్రామంలో విభేదాలు ఏర్పడటంతో గ్రామసర్పంచ్‌గా ఉన్న ఘంటశాల శేషారావు గ్రామ కట్టుబాట్లు మధ్య జరిగే కార్యక్రమా లకు కానీ ఇతర వాటికి హాజరుకావడం లేదు. కొల్లేరులో సొసైటీ భూముల్లో చేపల సాగు చేసి వచ్చిన ఆదాయాన్ని గ్రామస్థులంతా పంచుకుంటారు. అయితే క్షుద్రపూజలకు పాల్పడిన కుటుంబాలకు ఈ చెరువుల్లో వాటాలు ఇవ్వకపోవడంతో వారు అటవీ శాఖ ఉన్న తాధికారులకు అక్రమసాగు జరుగుతున్న ట్లు ఫిర్యాదు చేసి చెరువులను ధ్వంసం చేయాలని కోరుతున్నారు. కొద్దిరోజులుగా ఈ వాటాల వివాదం నెలకొనడంతో గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడింది. ఆది వారం గ్రామపెద్దలు కట్టుబాట్లు మధ్య గ్రామం లో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సమా వేశంలో ఇరువర్గాల మధ్య తీవ్రంగా వాగ్వాదం చోటుచేసుకున్నది. కొంతమంది మహిళలు ఆకస్మికంగా సర్పంచ్ శేషారావుపై, అతని వర్గీయులపై దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన జయమంగళ రామసీత అడ్డుకుంది. ఈ తరుణంలో ఆమెపై కూడా దాడికి పాల్పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన రామ సీత పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. ఆమెను హుటాహుటిన కైకలూరు ప్రభుత్వాసుపత్రికి ఆమె బంధువులు తరలించారు.

## సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి మహా కుంభాభిషేకం:





**అద్దంకి, మే 19 నవభూమి :**అద్దంకి మండలంలోని సింగరకొండ, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి మహా కుంభాభిషేకం సోమవారం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ముందుగా.. మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రాల మధ్య, వందలాదిమంది భక్తుల సమక్షంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.గత రెండేళ్లలో శ్రీ ప్రసన్నాంజనేయ పాత దేవాలయాన్ని అత్యాధునిక రాతి కట్టడంతో పునర్నిర్మించామని ఆయన వెల్లడించారు. లక్షలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను దేవస్థానంలో ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

## 22న పుట్టపర్తి నియోజకవర్గ మినీ మహానాడు



**అనంతపురం మే 19 నవభూమి** :పుట్టపర్తి నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టీడీపీ కార్యాలయంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు ఎంపీ పార్థసారథి పార్టీ పరిశీలకులు ,పార్టీ జిల్లా అధ్యక్షులు అంజినప్ప ,రాష్ట్ర కమిటీ, నియోజకవర్గ జిల్లా నాయకులు, టీడీపీ ప్రజా ప్రతినిధులు ,మహిళా సంఘాల సభ్యులు,టీడీపీ కుటుంబ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు.పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు పుట్టపర్తి నియోజకవర్గ మినీమహానాడు ప్రారంభం మినీ మహానాడులో ప్రవేశపెట్టనున్న పార్టీ తీర్మానాల గురించి సమావేశం లో చర్చపార్టీలో మరణించిన వారికి ,మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికులకు మద్దతుగా సంతాపం తెలపాలని నిర్ణయంపుట్టపర్తి నియోజకవర్గంలో చేపట్టబోయే కార్యక్రమాలు ,వారిపై కార్యాచరణ ప్రణాళిక నిర్వహణ ఉంటాయన్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.పార్టీ తరుపున భవిష్యత్ లో చేపబట్టబోయే వాటి గురించి చర్చించి వాటిపై పార్టీ అధిష్టానానికి తీర్మానం చేసి పంపడం జరుగుతుంది.పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని టిడిపి పార్టీ మరియు అనుబంధ కమిటీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు,టీడీపీ నాయకులు కార్యకర్తలు ,టీడీపీ కుటుంబ సభ్యులు హాజరు కావాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు

### ప్రజాస్వామ్యం విలువలను పరిరక్షించే ప్రజనేత

### సిపిఎం సీనియర్ నాయకుడు మహమ్మద్ గౌస్



**మద్రిపాడు-నవభూమి:** :కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాత, సిపిఎం పార్టీ మొదటి జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుందరయ్య 40వ వర్ధంతి సభను సిపిఎం సీనియర్ నాయకులు మహమ్మద్ గౌస్ అధ్యక్షతన సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగింది. పుచ్చల పల్లి సుందరయ్య చిత్రపటానికి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ నేతగా అజాత శత్రువుగా పిలువబడే సుందరయ్య నేటి తరానికి ఎంతో ఆదర్శ ప్రాయుడన్నారు. పార్లమెంటులో ప్రతి పక్షనేతగా మన్ననలు పొందారు. ప్రజాసేవ కోసం తమ జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.విలువలతో కూడిన రాజకీయాలకు తిలోదకాలిస్తున్న భూర్జువ పార్టీలు సుందరయ్య వంటి మహా నేత నిరాడంరతను త్యాగ నీతిని అలవర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలకార్యదర్శి ఎస్కె రహంతుల్లా, సీఐటీయూ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ ఇమామ్ ఖాసీం, అరికట్ల పుల్లయ్య నాయుడు ఐద్వా మండల నాయకురాళ్లు శ్యామలమ్మ, మూలి ప్రమీల, సీనియర్ నాయకులు సూర్యనారాయణ మరియు సిపిఎం సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు





**ఆత్మకూరు నవభూమి మే 19** :సిపిఎం పార్టీ ఆధ్వర్యం ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలు ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు.అనంతసాగరం కొత్త బస్టాండ్ సెంటర్ నందు దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి కార్యక్రమం అనంతసాగరం మండల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.సుందరయ్య పటానికి సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు డాక్టర్ సుబ్బారాయుడు, వేము పెంచలయ్య పూల మాల వేసారు.పార్టీ మండల కమిటి సభ్యులు, పార్టీ శాఖ సభ్యులు మరియు ప్రజా సంఘాల బాధ్యులు పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ నేటి రాజకీయ నాయకులకు ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య గారు అని అన్నారు. సుందరయ్య తన జీవితం చివరివరకు కమ్యునిస్టు గా ఉంటూ దేశానికి, పేద ప్రజలకు నిస్వార్ధంగా సేవ చేశారు,ప్రస్తుతం దేశంలో కుల,మత ,ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టుతు రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి రాజకీయాలను సీపీఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది. దేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం ప్రధానమైన రంగాలను నాశనం చేయాలని కేంద్రంలో ఉండే ఎన్డీఏ ప్రభుత్వం పూనుకుంటునదనీ అన్నారు.. ఈ దేశములో మతసామరస్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని , ఫెడరలిజాని కాపాడాలని సిపిఎం పోరాడుతున్నదని అన్నారు. సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకొని పోవడంలో ప్రతి ఒక్క పార్టీ సభ్యుడు కృషి చేయాలని అన్నారు.అనంతసాగరం సిపిఎం పార్టీ నాయకులు గాడి సుధాకర్ పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి సభ్యులు జక్రయ్య, సందాని,గౌస్ బాషా ,గిరిజన శాఖ కార్యదర్శి నాగులూరు వెంకటేష్,మస్తాన్, వంశీ, నరసింహులు,భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి మీరా మొహిద్దిన్ తదితరులు పాల్గొన్నారు.ఆత్మకూరు లో ..కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయం లో ఘనంగా నివాళులు అర్పించారు..వారి సేవలను కొనియాడుతూ వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు..

### నాటు సారా తయారీ నిర్మూలనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి



జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి



**బాపట్ల నవభూమి :** నాటు సారా తయారీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.బాపట్లను నాటు సారా రహిత జిల్లాగా తయారు చేయడానికి లైన్ డిపార్ట్మెంట్ అధికారులందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.నాటు సారా నిర్మూలనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0 అనే కార్యక్రమాన్ని తలపెట్టిందని అన్నారు. జిల్లాలో నాటు సారా నిర్మూలన పై పొబిషన్ ఎక్సైజ్ అధికారులను ఆయన ఆరా తీశారు. నవోదయం 2.0 అమలుపై వారు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ కు ఎక్సైజ్ శాఖ అధికారులు వివరించారు. జిల్లాలో బాపట్ల,చీరాల, స్టువర్టుపురం లో ఎరుకుల కులం వారు ఎక్కువగా ఉన్నందున, అక్కడకు తనిఖీలకు వెళ్ళిన సమయంలో వారు ఎస్. టి యాక్ట్ ద్వారా కేసులు పెడతామని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు జిల్లా కలెక్టర్ వివరించారు. నాటు సారా నిర్మూలన పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో గ్రామ సభల ద్వారా, కళాజాతర్ల ద్వారా, ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా, ప్రచార రధాల ద్వారా, కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచార కార్యక్రమం చేయాలని అన్నారు. నాటు సారా తయారీ, అమ్మకాలు, రవాణా విషయంలో మూడు విభాగాలకు సంబంధించి 16 గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని ఎక్సైజ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. రాబోవు 15 రోజులలో జిల్లాలో నాటు సారా తయారు చేసే సమస్యత్మకమైనటువంటి 16 గ్రామాలలో విఆర్ఓ, పంచాయతీ సెక్రెటరీ,పోలీస్ సిబ్బందితో దాడులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజలకు నాటు సారా తయారీ ద్వారా కలిగే నష్టాలను, పెనాల్టీలను వివరించి వారిలో భయం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో పోలీస్, ఎక్సైజ్ శాఖ, అటవీ శాఖ అధికారులు సమన్వయముతో పనిచేసి నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలని ఆయన అన్నారు. నాటు సారా తయారీ మానుకున్నట్లయితే వారికి జీవనోపాధులు మెరుగుపరచడానికి బ్యాంకు రుణాలు అందించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా మత్తు టాబ్లెట్లు, చాక్లెట్లు, లిక్విడ్ గంజాయి కనపడడానికి వీలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఏ స్థాయి అధికారి అయినా జోక్యం ఉంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా బెదిరింపు చర్యలకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ కు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. డి- అడిక్షన్ సెంటర్లను తనిఖీ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి,వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ విషయంలో రెడ్ క్రాస్ వారి సహాయ సహకారాలు అందించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, పిడి డి ఆర్ డి ఎ శ్రీనివాసరావు , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ బట్టు,ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఆమోదం

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల - నవభూమి :** రైతులకు మద్దతు ధర కల్పించడంలో భాగంగా 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు ప్రభుత్వం ఆమోదించిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ సమావేశం అయ్యారు. వర్చువల్ విధానం ద్వారా డివిజన్, మండల స్థాయి అధికారులతోనూ ఆయన సమావేశం నిర్వహించారు. ధాన్యం సేకరణలో బాపట్ల జిల్లాలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల నుంచి సేకరించాలని జిల్లాకు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. బయట మార్కెట్లో ధాన్యం ధరలు తగ్గడం, అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా ధాన్యం పంట సాగుతున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ లక్ష్యం పెంచేలా అనుమతులు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు చెప్పారు. స్పందించిన ప్రభుత్వం తాజాగా 25వేల మెట్రి టన్నుల ధాన్యం సేకరణకు అనుమతులు ఇచ్చిందన్నారు. తాజా అనుమతులతో జిల్లాలో మొత్తంగా 55 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయం తీసుకుందన్నారు. ధాన్యం సేకరణ వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పి- ఫోర్ విధానంలో బంగారు కుటుంబాలు మార్గదర్శిలను అనుసంధానించే ప్రక్రియ చేపట్టాలని ఎంపీడీవోలను కలెక్టర్ వెంకటం మురళి ఆదేశించారు. బంగారు కుటుంబాలకు మార్గదర్శిలు అందించే సహాయం ఎలా చేరవేయాలో ప్రణాళికల రూపొందించాలన్నారు. నీటి తీరువా వసూలు జిల్లాలో రూ.19 కోట్లు లక్ష్యం కాగా, గడచిన పది రోజుల్లో రేపల్లె రెవిన్యూ డివిజన్ పరిధిలో రూ.75 లక్షలు, బాపట్ల డివిజన్ లో రూ.27 లక్షలు, చీరాల డివిజన్ లో రూ.11 లక్షలు సొమ్మును వసూలు చేశామన్నారు. మిగిలినవి లక్ష్యం మేరకు వసూలు చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద పట్టణాలలో 2,500 యూనిట్లను స్థాపించాలని మున్సిపల్ కమిషనర్లకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో సూర్య ఘర్ యూనిట్ల స్థాపన ప్రతి ఎంపీడీవో కి 1500 యూనిట్లను లక్ష్యంగా ఇచ్చామన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా అధికారులు పనిచేయాలని సూచించారు. వాహనాలకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాలు చేరుకోగలమన్నారు. రీ సర్వే ప్రక్రియ క్షేత్రస్థాయిలో వేగంగా జరిగేలా ఆర్డీవోలు, తహసిల్దార్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. గృహ నిర్మాణ లక్ష్యాలు వేగంగా పూర్తయ్యేందుకు పొజిషన్ సర్టిఫికెట్ల జారీలో జాప్యం ఉండరాదన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో అనధికార పర్మిట్ రూముల పరిస్థితి ఏంటి..!

### పర్మిట్ రూములకు అనుమతులు ఎక్కడివి..!

### ఉన్నత అధికారుల మాట అంటే లెక్క లేదా..





**గుడివాడ మే 19-నవభూమి:**మద్యం దుకాణాలకు వద్దే అన్ని సదుపాయాలు. ప్లాస్టిక్ గ్లాస్, వాటర్ బాటిల్స్,పాకెట్స్, స్టాఫ్ ఐటమ్ చిప్స్ వగేరాలు అన్ని అక్కడే. ఆంధ్రప్రదేశ్లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం షాపులను ప్రవేట్ చేస్తూ కొన్ని నియమ నిబంధనలు తప్పనిసరి అని ఉత్తర్వులు జారీ చేసింది. లికానీ,లి గుడివాడ మరియు పరిసర ప్రాంతాలు గ్రామాల్లో ఎక్కడ ఆ నిబంధనలు కంటికి కనపడటం లేదు. గుడివాడలో ఉన్న ప్రతి ఒక్క వైన్స్ షాపుకి విశాలమైన పర్మిట్ రూములు. నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలతో వైన్ షాప్ యజమానులు. పర్మిట్ రూములో తాగుతూ ఊగుతూ రోడ్డుపైకి వచ్చి చిందులేస్తున్న మందుబాబులు. లిమామూళ్ల మత్తులో చోద్యం చూస్తున్న చూస్తున్న గుడివాడ ఎక్సైజ్ అధికారులులి రాష్ట్ర ప్రభుత్వం మద్యం రిటైల్ వ్యాపారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించగా, ఏపీలో కొత్త మద్యం పాలసీ ప్రకారం, 180 ఎమ్మెల్ మద్యం చీప్ బ్రాండ్ రూ. 99కి ఎక్కడ లభించడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపుల దగ్గర పెద్ద పెద్ద కలర్ బల్బులు వేయకూడదని నిబంధనలు లికానీ,లి పెద్ద లైటింగు పెట్టి మందు బాబులను స్వాగతిస్తున్నారు లిగుడివాడ ప్రజలు వద్దన్నా కొన్ని ప్రదేశాల్లో గృహ నివాస స్థల వద్ద మద్యం దుకాణాలు ఏర్పాటు.నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాట్లు చేస్తున్న పర్మిట్ రూమ్ పై ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో చూడలిసి ఉంది

## అట్టహాసంగా బాపట్ల నియోజకవర్గ 'మహానాడు'

### భారీగా హాజరైన నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు





**బాపట్ల - నవభూమి :** సోమవారం బాపట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయయం బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ మహానాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న శ్రీ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు అదే విధంగా ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకస్మిక మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలం,బలగం కార్యకర్తలు అని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అను నిత్యం పాటు పడుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.రాబోయే రోజుల్లో కష్టపడిన ప్రతీ ఒక్కరికి పదవులలో సమూచిత స్థానం కలిపిస్తామని అన్నారు అదేవిదంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కూటమి పార్టీల తో కలిసి ముందు వెళ్లి ఘన విజయం సాధించేలా ప్రతి ఒక్క నాయకుడు,కార్యకర్త కష్టపడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు భావుడా చెర్మన్ సలగల రాజశేఖర్ బాబు , రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి తాత జయప్రకాశ్ నారాయణ ,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి , నాలుగు మండలల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు,మహిళా కమిటీ నాయకులు,అనుభంద విభాగ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి భేష్!

**భీమవరం- నవభూమి :** 'ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు భేష్.. మీ పిల్లలను పంపిస్తే ప్రతిభ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుతాం.' ప్రభుత్వ ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారంలో తల్లిదండ్రులకు ఇలా అవగాహన కల్పిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం తీసుకుంటున్న కొత్త విద్యా విధానం, ఉచిత సౌకర్యాలు వివరిస్తున్నారు. ఉపాధ్యాయుల క్యాంపెయినింగ్‌తో విద్యార్థుల నమోదు గణనీయంగా పెరుగుతుందన్న అంచనాలో విద్యాశాఖ ఉంది. 2024%-%25 విద్యా సంవత్సరంలో పెరిగిన ఉత్తీర్ణత శాతాన్ని ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ఐదేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేస్తున్నారు.పెరిగిన ఉత్తీర్ణతా శాతం గడిచిన మూడేళ్లలో పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం బాగా పడిపోయింది. 2021%-%22లో 45 శాతం లోపు, 2022%-%23 లో 50 శాతంలోపు ఉత్తీర్ణత నమోదైంది. 2023%-%2లో కూడా 50 శాతం ఉత్తీర్ణతతోనే సరిపెట్టుకోవలసి వచ్చింది. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచన మారింది. నాలుగేళ్ల క్రితం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో 1.38 లక్షల మంది విద్యార్థులు ఉంటే 2023%-%24 సంవత్సరానికి 99 వేలకు పడిపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యావిధానాల్లో మార్పులు తీసుకొచ్చే ప్రయత్నాలు చేసింది. పదో తరగతి బోధనలో పట్టుబిగించడంతో 2024%-%25 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 72.9 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 5,991 మందికి 3,910 మంది ఉత్తీర్ణత సాధించగా, బాలికలు 6,619 మందికి 5,180 మంది ఉత్తీర్ణత సాధించారు. పదో తరగతిలో 592 మార్కులు సాధించిన ఘనత ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి దక్కింది. పది మంది విద్యార్థులైతే 586 మార్కులు పైబడి జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించారు.

